క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



కలెక్టర్‌తో ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి: ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం కలిశారు. ఈసందర్భంగా కామేపల్లి మండలంలోని ఊట్కూర్, జాస్తిపల్లి గ్రామాల్లో నూతన గ్రామ భవనాల నిర్మాణాలకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.40 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

రఘునాథపాలెం: పద్మశ్రీ అవార్డుల ఎంపిక విషయంలో గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మండలంలోని బూడిదంపాడుకు చెందిన మాలమహానాడు జనరల్ సెక్రటరీ తాళ్లపల్లి మణిరత్నం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ కీలకపాత్ర పోషించారన్న విషయం మర్చిపోయి గద్దర్‌ను కించపరుస్తూ విషం చిమ్మడం యావత్ తెలంగాణ సమాజం మండిపడుతుందని, గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాలు

ఖమ్మంక్రైం: నగరంలో మంగళవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణాశాఖ ఆధ్వర్యాన ట్రాఫిక నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులచే ప్రతిజ్ఞ చేయించి పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు స్వర్ణలత, వంశీ, సుమలత పాల్గొన్నారు.

సీయోను విమోచన పండుగలు

నేలకొండపల్లి: మండల కేంద్రంలో హోలీ స్పిరిట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యాన సీయోను విమోచన పండుగలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ముగింపు సందర్భంగా పలువురు మత పెద్దలు పాల్గొని దేవుని మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు. ఏసు క్రీస్తు పాటలతో ప్రాంగణం మారుమోగింది. షాలేమ్ గ్రేస్ పవర్ మినిస్ట్రీస్ దైవ పీటర్, కృపా మినిస్ట్రీస్ మాథ్యూస్, బెరాకా అపోస్తలిక్ మినిస్ట్రీస్ జెఫన్యా శాస్త్రి, నిర్వాహకులు పాస్టర్ పి.ప్రశాంత్‌కుమార్, పి.శామ్యూల్, పి.జోయేల్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

ఖమ్మంవ్యవసాయం: సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నగరంలోని టౌన్–1 సెక్షన్ పరిధి గాంధీనగర్‌లో విద్యుత్ సమస్యల దృష్ట్యా రెండు 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చి మంగళవారం నుంచి నిర్వహణలోకి తీసుకొచ్చారు. వేసవిలో అధిక లోడ్‌ను అధిగమించేందుకు ఏర్పాటు చేసినట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ డీఈ నంబూరి రామారావు, టౌన్–1 ఏడీఈ నాగార్జున ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నేలకొండపల్లి: ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్‌లో నిబంధనలు పాటించాలని కోరారు. జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రామారావు, చీనా, రవి, వెంకన్న పాల్గొన్నారు.

మార్కెట్ ఉద్యోగుల నిరసన

ఖమ్మంవ్యవసాయం: అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో వేరుశనగ క్రయ, విక్రయాల్లో చోటు చేసుకున్న ఘటనలో కొందరు మార్కెట్ కార్యదర్శి, మార్కెట్ కమిటీ చైర్మన్ భర్తపై దాడి చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఉద్యోగులు కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుటి.కిరణ్, మార్కెట్ కమిటీ గ్రేడ్–2 కార్యదర్శి సుజన్‌బాబు, వీరాంజనేయులు, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సెస్సీ విద్యార్థులకు అల్పాహారం

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ విద్యార్థులకు అల్పాహారం మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. గ్రామానికి చెందిన దివంగత వంకాయలపాటి రంగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు సురేష్, కిరణ్‌లు అల్పాహారం కోసం రూ.15వేలు, గ్రామానికి చెందిన మదుపు బ్రహ్మం రూ.5 వేలు అందించినట్లు తెలిపారు. వార్షిక పరీక్షలు అయ్యేంతవరకు అల్పాహారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధి.. సుందరీకరణ



బైపాస్ రోడ్డులో పనులను పరిశీలిస్తున్న మేయర్ నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య

కేఎంసీ కార్మికుల పారిశుద్ధ్య పనులు

- 120 మందితో గ్యాంగ్ వర్క్
- రోడ్లు, డ్రెయిన్లు శుభ్రం
- పనులను పరిశీలించిన మేయర్, కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా పనులు చేయిస్తున్నామని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో నగరాన్ని సుందరీకరించడమే లక్ష్యంగా పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. మంగళవారం నగరంలోని రెస్ట్ ఇన్ హోటల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా శ్రీశ్రీ సర్కిల్ వరకు రోడ్డుకు ఇరువైపుల డ్రెయిన్లు శుభ్రం చేయించడం, రోడ్లను ఊడ్చడం వంటి పనులు చేపట్టారు. డివిజన్‌కు ఇద్దరు కార్మికల చొప్పున 120 మంది కార్మికులతో గ్యాంగ్ వర్క్ చేయించారు. 10వ డివిజన్‌లో పెద్ద కాలువను పరిశీలించారు. రోడ్ల వెంట భవన వ్యర్థాలు వేస్తే సంబంధిత యజమానులకు జరిమానా విధించాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని రోడ్లు, వీధులను శుభ్రంగా ఉంచడమే కేఎంసీ లక్ష్యంగా పెట్టుకుని పనులు చేస్తుందన్నారు. నగరంలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను మంత్రి తుమ్మల తీసుకొస్తున్నారని, అటు అభివృద్ధితో పాటు ఇటు నగర సుందరీకరణ జరగాలనే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్యాంగ్ వర్క్ ద్వారా పారిశుద్ధ్య పనులు త్వరగా పూర్తవుతున్నాయని, రోడ్లన్నీ శుభ్రం అవుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కేఎంసీలో ఏర్పాటు చేసిన వాకీటాకీలను మేయర్ ప్రారంభించారు.

కార్మికులతో కలిసి భోజనం..

ప్రధాన రహదారులను శుభ్రం చేయించేందుకు మున్సిపల్ కార్మికులను ఉదయం 9.30 గంటల నుంచి గ్యాంగ్ వర్క్ వద్దకు అధికారులు రప్పించారు. ఉదయం అంతా వారికి కేటాయించిన డివిజన్లలో పనులు చేసి, గ్యాంగ్‌వర్క్ వద్దకు వచ్చిన కార్మికులకు అధికారులు మధ్యాహ్నం భోజనం కేయూ పీజీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈనేపథ్యాన మేయర్, కేఎంసీ కమిషనర్ కార్మికులకు భోజనం వడ్డించడంతో పాటు వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈనేపథ్యాన నగరాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తమకు ఎంత ముఖ్యమో కార్మికుల సంక్షేమం కూడా అంతే ముఖ్యమని మేయర్ పేర్కొన్నారు.



కార్మికులతో కలిసి భోజనం చేస్తున్న మేయర్

కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కమిషనర్

కేఎంసీలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ నుంచి పారిశుద్ధ్య వాహనాలను ట్రాక్ చేస్తూ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచనలు చేయాలని ఆదేశించారు. అనంతరం పెద్ద స్క్రీన్ టీవీని ఆన్‌చేసి వాహనాల ట్రాకింగ్‌పై పలు సూచనలు చేశారు.

నర్సరీ ఏర్పాట్ల పరిశీలన..

ఎన్నెస్పీ క్యాంపులో కేఎంసీ నర్సరీ ఏర్పాటు స్థలాన్ని మేయర్ పరిశీలించి, నర్సరీ ఏర్పాటు పనులపై ఆరా తీశారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం గుట్టపై ఏర్పాటు చేస్తున్న పార్క్ ఫౌంటేన్‌ను సందర్శించి, అధికారులు సూచనలు చేశాక 44వ డివిజన్‌లో రైతు బజార్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, ఉద్యాన అధికారి బెల్లం రాధిక, శానిటేషన్ సూపర్‌వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రమేష్, మల్ల య్య, భీమయ్య, శంకర్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో యాదవులకు స్థానం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగభూషణం

ఖమ్మంఅర్బన్: రాష్ట్ర జనాభాలో 19 శాతంగా ఉన్న యాదవులకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా కార్యదర్శి, మాజీ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్యలు రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మంలో మధురానగర్ రోడ్డులోని గోకుల కృష్ణ సేవా సమితి భవనంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ యాదవ్ మహాసభ జిల్లా సదస్సులో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకొని పలు తీర్మానాలు ఆమోదించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో జిల్లా గొర్రెల సొసైటీకి కేటాయించిన నాలుగున్నర ఎకరాల భూమి ఇవ్వాలని, యాదవులకు సుడా చైర్మన్ పదవి కల్పించాలని, గొర్రెల పంపిణీ పథకం కింద ప్రతీ యాదవుడికి రూ.2 లక్షలు ఇవ్వాలన్నారు. అంతేకాక కేంద్ర ప్రభుత్వ అందించే 50శాతం సబ్సిడీని యాదవులందరికీ ఇచ్చేలా జీవ జారీ చేయాలన్నారు. వీటి అమలు కోసం వచ్చే నెలలో సంఘం ఆధ్వర్యాన ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి, జిల్లా గౌరవాధ్యక్షుడు బట్టు షరాబండ్, జిల్లా కన్వీనర్ కోడి లింగయ్య, జిల్లా కోశాధికారి కొప్పుల నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు జడ మల్లేష్, జిల్లా కార్యదర్శి రాసాల మోహన్‌రావు, జిల్లా యువజన నాయకుడు మద్దబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల కృతజ్ఞతలు

ఖమ్మం మామిళ్లగూడెం: రాష్ట్రంలో జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు అయినా డైరెక్టర్ పదవులను నాయీ బ్రాహ్మణులకు ఖమ్మంతో పాటు పెద్దపల్లి జిల్లాలకు కేటాయించడంపై మంగళవారం తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధం వారి ఆధ్వర్యాన సుమారు 200 బైక్‌లతో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల క్యాంపు కార్యాలయాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీహరి, మల్లికార్జున్, ఏలూరు రవి, చంద్రగిరి నగేష్, చిత్తలూరి వీరభద్రం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్, వెంకటప్పయ్య, నగర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రమౌళి, కృష్ణ, జానీ, ఉపేందర్, రమేష్, జంపన్న పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి ఆహ్వానం



మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న కమిటీ బాధ్యులు

ఏకగ్రీవంగా ఎన్నికైన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, ఎంపీ రఘురాంరెడ్డిని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆహ్వానం పత్రం అందించారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే ప్రమాణ స్వీకరానికి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

బ్లాస్టింగ్, వ్యర్థాలపై ఫిర్యాదు

నేలకొండపల్లి: పంట పొలం పక్కన ఉన్న గ్రానైట్ క్వారీలో చేపడుతున్న పేలుళ్లు, వెలువడుతున్న వ్యర్థాలతో నష్టపోతున్నానని ఓ రైతు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని బోదులబండకు రైతు వెంకటనర్సమ్మ భూమి పక్కనే క్వారీ నుంచి రాళ్లు పడుతున్నాయని పేర్కొన్నారు. ఈమేరకు తహసీల్దార్‌తో పాటు కలెక్టర్‌కు ఆమె మంగళవారం ఫిర్యాదు చేయగా, తనకు న్యాయం చేయాలని కోరారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కామేపల్లి: మండలంలోని పొన్నేకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల్లో భాగంగా రైతులు, కూలీల బ్యాంకు ఖాతాల్లో నగదు జమకావడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఆధ్వర్యాన స్థానిక రైతులు, కూలీలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గింజల నరసింహారెడ్డి, జిల్లా నాయకులు మద్దినేని రమేశ్‌బాబు, నల్లమోతు లక్ష్మయ్య, వెంకటనర్సయ్య,దమ్మలపాటి సత్యనారాయణ, గుజ్జర్లపూడి రాంబాబు, ధరావత్ అనురాధ, మాలోత్ నరిరాంనాయక్, ప్రేమ్‌కుమార్, దొడ్ల వేణు, వల్లభనేని అశోక్, అంబడిపూడి శ్రీనివాసరావు, బోడా శ్రీను, చల్లా మల్లయ్య, దేవండ్ల రామకృష్ణ , బోడ్డు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణం కోసం పోరాటాలు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: పోరాటాల నేపథ్యం ఉన్న ఖమ్మం జిల్లా కేంద్రంగా రెండు పీడీఎస్‌యూలు విలీనం అవ్వడం చరిత్రాత్మకమని జార్జిరెడ్డి మిత్రులు, సంఘ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బి.ప్రదీప్ అన్నారు. మంగళవారం రెండు పీడీఎస్‌యూ సంఘాల విలీన సభ ఖమ్మంలోని అంబేద్కర్ భవనంలో జరిగింది. తొలుత నగరంలోని పెవిలియన్ మైదానం నుంచి అంబేద్కర్ భవనం వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానంతో పేద ప్రజలకు విద్యను దూరం చేయడానికి మోదీప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఐఎఫ్‌టీయూ జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు టి.వేణు, పౌర హక్కుల సంఘం నాయకుడు పి.విప్లవ కుమార్, టీపీటీఎఫ్ నాయకులు బాబురావు, కట్టా శేఖర్, చిర్రా రవి, పూర్ణ, మహేష్, బోనగిరి మధు, ఎస్‌వీ శ్రీకాంత్, నాగరాజు, మస్తాన్, రాజేశ్వర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి నాట్య శిరోమణి అవార్డు



అవార్డులతో భువనచంద్రిక

ఖమ్మంరూరల్ : మండలంలోని సూర్యనగర్‌కు చెందిన గండికోట భువనచంద్రికకు నాట్య శిరోమణి, జాతీయ స్థాయిలో నాట్య బ్రహ్మ అవార్డులు దక్కాయి. ఖమ్మంలోని మీనా నృత్యాలయంలో శిక్షణ పొందుతున్న భువన ఇటీవల హైదరాబాద్ త్యాగరాయ గానసభ, బిర్లామందిర్‌లో జరిగిన కార్యక్రమంలో కూచిపూడి నృత్యంలో అద్భుత ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా భువనను పలువురు అభినందించారు.

విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలి



కంప్యూటర్ గదిని ప్రారంభిస్తున్న జనరల్ మేనేజర్

ఖమ్మంరూరల్: విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకుని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడీబీఐ) జనరల్ మేనేజర్ వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలంలోని ఏదులాపురం ఉన్నత పాఠశాలకు ఐడీబీఐ బ్యాంక్ ఆధ్వర్యాన ఎనిమిది కంప్యూటర్లు, ఇన్వర్టర్‌ను వితరణ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముున్ముందు పాఠశాలకు తమ సహాయ సహకారం ఎప్పుడూ ఉంటాయని తెలిపి కంప్యూటర్ గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దండి సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, బ్యాంక్ సిబ్బంది ఆర్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కొరిపల్లి శ్రీనివాస్‌కు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న శ్రీనివాస్

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంకు చెందిన కొరిపల్లి శ్రీనివాస్‌కు వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్ ద్వారా చేసిన సేవలకు గాను న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఆయనకు యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్ డాక్టరేట్ అందజేశారు. కామేపల్లి మండలం పాతలింగాలకు చెందిన శ్రీనివాస్ తన కుమార్తె కన్నుమూశాక ఆమె పేరిట వేదసంహిత మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

స్కూల్ హెల్త్ ప్రొఫైల్ క్యాంప్ ప్రారంభం

ఖమ్మంరూరల్/ఖమ్మంఅర్బన్: ఖమ్మరూరల్ మండలంలోని రామన్నపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్కూల్ హెల్త్ ప్రొఫైల్ క్యాంప్‌ను మంగళవారం డీఎంఅండ్‌హెచ్‌ఓ కళావతిబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టి సారించి బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలన్నారు. ఈ క్యాంప్‌లో ప్రతీ రోజు 50 మంది విద్యార్థులకు పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు జి. కృష్ణవేణి, హెల్త్ కోఆర్డినేటర్ పీడీ బి.కృష్ణయ్య, డీఐఓ డాక్టర్ చందూనాయక్, వైద్యులు రవీంద్రనాథ్, నీలోఫర్ సుల్తానా, బాలకృష్ణ, బద్రు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ కళావతిబాయి

డైరీ ఆవిష్కరణ..

ఖమ్మంవైద్యవిభాగం: తెలంగాణ ప్రజా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం హెచ్1 ఐఎన్‌టీయూసీ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యాన రూపొందించిన డైరీని మంగళవారం డీఎంహెచ్ఓ డాక్టర్ బి.కళావతిబాయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికై ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు చందునాయక్, వెంకటరమణ, మోతియానాయక్, వైద్యుడు బాబు రత్నాకర్, యూనియన్ నాయకులు ఎం.సుదర్శన్, బి.నాగేశ్వరరావు, వేమిశెట్టి కృష్ణారావు, సందీప్, సురేష్, నిర్మలా జ్యోతి, ట్రెజరర్ శివ, సభ్యులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

ఖమ్మంసహకారనగర్: నగరంలోని మాంట్‌ఫోర్ట్ హైస్కూల్‌లో డైమండ్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఆర్‌జేసీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీనారాయణరావు, కోశాధికారి పి.రమేష్‌బాబు, రిటైర్డ్ డీఎంఓ అయ్యేదేవర రాంబాబు, పసుమర్తి ప్రవీణ్, భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

● జయప్రదం చేయండి

ఖమ్మంఅర్బన్: విద్యార్థులు, యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్‌ను వదిలించాలనే ఉద్దేశంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యాన దేశవ్యాప్తంగా ఖేలో భారత్ క్రీడోత్సవ్- 2025 పేరిట నిర్వహిస్తున్న క్రీడా పోటీలను జయప్రదం చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్ పిలుపునిచ్చారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఖమ్మం శాఖ ఆధ్వర్యాన స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం నగరంలోని బ్లూమింగ్ మైండ్స్ స్కూల్‌లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ అశోక్‌రెడ్డి మాట్లాడగా.. క్రీడాపోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్‌తో పాటు సాయికుమార్, చావా ప్రణీత్, వీరభద్ర, అజయ్ నాగేషు, సాయి, భార్గవ్, రామ్ చరణ్, ఉపేందర్ పాల్గొన్నారు.

● 30న జరిగే ధర్నాను..

ఖమ్మం మామిళ్లగూడెం: సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని టీయూసీఐ ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కె.శ్రీనివాసులు కోరారు. మంగళవారం ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నగర నాయకులు బొడ్డుపల్లి బాబు, మోహన్‌రావు, నాగరాజు, వీరబాబు, ఎస్.వెంకన్న, దేవా, గుంటి నాగరాజు పాల్గొన్నారు.

● రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను..



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం/కూసుమంచి: వచ్చే నెల 4, 5వ తేదీల్లో భద్రాచలంలో జరిగే పీడీఎస్‌యూ ఐక్యత, పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా నాయకులు వినయ్, శ్రీను, ఖమ్మం టౌన్ కార్యదర్శి యశ్వంత్‌లు కోరారు. మంగళవారం దీనికి సంబంధించిన పోస్టర్లను ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్, ఏఎస్ఆర్, ఉమెన్స్, నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కూసుమంచిలోని జేవీఆర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ఉపాధ్యక్షుడు నసీర్, ప్రధాన కార్యదర్శి సందీప్, టౌన్ కోశాధికారి సాధిక్, ప్రాణవ్ మాట్లాడగా.. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు వెంకటేష్, ఉష, అశోక్, అనూష, కళ్యాణి, నిఖిల్, గోపి, మానస, కావ్య, ప్రియాంక, సాహితి, సందీప్, పాల్గొన్నారు.

● భవన నిర్మాణ కార్మిక మహాసభను..

ఖమ్మంఅర్బన్: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో మార్చి ఒకటిన జరిగే భవన నిర్మాణ కార్మిక, అనుబంధ సంఘాల మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కార్పొరేటర్ బీజీ క్లైమెంట్ పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం సీపీఐ కార్యాలయంలో నిమ్మటూరి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకోగా అధ్యక్షుడిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల మల్లేష్, కార్యదర్శిగా రావుల హన్మంతరావు, కోశాధికాలుగా గాదె లక్ష్మీనారాయణ, ప్రతానపు రామనాథం, జొన్నలగడ్డ వెంకన్న, నిమ్మటూరి రామకృష్ణ తదితర 30 మందితో సంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు తోట రామాంజనేయులు, ఎస్‌కె.చాంద్‌పాషా, వీరభద్రం, ప్రసాద్, మౌర్యా, బీరెల్లి కృష్ణ, మాలకొండయ్య, మాదుగుల నాగేశ్వరరావు, కళావతి, సత్తార్, నాగులమీరా, చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● దరఖాస్తుల ఆన్‌లైన్ త్వరగా పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యర్రయ్య

నేలకొండపల్లి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును శరవేగంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఎం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీలలో నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని, మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ, ఈజీఎస్ ఏపీఓ ఆర్.సునీత, ఈసీ శేష గిరిరావు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

● సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నేలకొండపల్లి: మండలం కేంద్రంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, భద్రయ్య, లక్కం ఏడుకొండలు, కుక్కల హనుమంతరావు, మైశా శంకర్, జెర్రిపోతుల అంజిని, షర్ఫుద్దీన్, దోసపాటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

● అక్రమ మైనింగ్‌పై ఏడీకి వినతి

ఖమ్మం మామిళ్లగూడెం: రఘునాథపాలెం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌జరగకుండా చర్యలు తీసుకోవాలనిమైనింగ్ శాఖ ఏడీ సాయినాథ్‌కు బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక కంపెనీకి మాత్రమే నేషనల్ హైవేకి మట్టి తోలడం కోసం పర్మిషన్లు ఇచ్చారే కానీ అక్కడ చాలా మిషన్ల ద్వారా వందల సంఖ్యలో టిప్పర్ల ద్వారా అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారన్నారు. అనంతరం మైనింగ్ ఏడీ మాట్లాడుతూ.. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని సిబ్బంది కొరత వల్ల నిరంతరం పర్యవేక్షణ చేయలేకపోతున్నామన్నారు. కేవలం హెచ్‌జీ అనే కంపెనీకి మాత్రమే మట్టి తోలకాలకు పర్మిషన్లు ఉన్నాయని, ఇతరులు తరలించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు గుత్త వంశీ, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు కృష్ణ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

● పీఎస్‌బీ వినియోగంపై అవగాహన



కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ జగదీశ్వర్

కామేపల్లి: పీఎస్‌బీ జీవన ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారులు అవగాహన కల్పించారు. జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా యాసంగిలో వరిసాగు చేస్తున్న రైతులకు భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా ఎరువు వాడకం విధానంపై మంగళవారం లింగాలలో ఏఓ తారాదేవి,ఏఈఓ జగదీశ్వర్ రైతులకు క్షేత్రస్థాయిలో వివరించారు.



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రశంసా పత్రాలు అందుకున్న కేఎంసీ ఉద్యోగులు, కార్మికులతో మేయర్ పునుకొల్లు నీరజ - ఖమ్మంమయూరిసెంటర్